చేనేత రంగం అభివృద్ధికి కృషి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



చేనేత వస్త్రాల ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కాచిగూడ: చేనేత రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, తెలంగాణ ప్రాంత పద్మశాలీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలీ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ఎక్స్‌పోకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడంతో నేతన్నల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తోందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకురాలు గుంటక రూప మాట్లాడుతూ.. దళారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజలకు నేరుగా చేనేత ఉత్పత్తులు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే చేనేత వస్త్రాలు 'కొనుగోలు చేద్దాం.. నేత వృత్తిని కాపాడుకుందాం..' అన్న లక్ష్యంతో ఎక్స్‌పోను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, టీజీఎండీసీ చైర్మన్ అనిల్ ఈరవత్రి, గడ్డం జగన్నాథం, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, అవ్వారు భాస్కర్, బొమ్మ అమరేందర్, బొమ్మ ప్రవల్లిక, స్వప్న, నోముల రేఖ, పద్మ, బైరి అమరావతి, మౌనిక, ప్రణీత, శాంతి, సుజాత పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్‌లో చేపట్టిన ఓ అక్రమ నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ సర్కిల్–15 టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఒక భవన యజమాని కామన్ ఏరియాలో మెట్లు, స్లాబు నిర్మాణం చేపట్టడంతో ఫిర్యాదు అందుకున్న అధికారులు కూల్చివేతలు చేపట్టారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ హఫీజ్ ఆధ్వర్యంలో సిబ్బంది పోలీసుల బందోబస్తు నడుమ బాల్కని నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణదారులు, అధికారులకు మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీధర్, రాజయ్య, అనిల్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్ల తొలగింపు అన్యాయం



అంబర్‌పేట: మూసీ అభివృద్ధి పేరిట పేదల ఇండ్లను తొలగించడం అన్యాయమని సీపీఎం నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతం సమీపంలోని గోల్నాక డివిజన్‌లో బస్తీల్లో మూసీ అభివృద్ధికి గుర్తులు ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు శుక్రవారం ఆ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అక్కడ స్థలాలు కొని పేదలే బాధితులుగా మారుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి న్యాయం చేసి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహేందర్, జి.రాములు, వరలక్ష్మి, షబానా, అన్నపూర్ణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కమిటీని ప్రకటించాలి



మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేస్తున్న దేవయ్య

కాచిగూడ: మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, కమిటీని ప్రకటించాలని కోరుతూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్‌వీ. మహేందర్ కుమార్ కోరారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సంఘం ప్రతినిధులతో శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. మున్నూరుకాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం కార్పొరేషన్‌కు రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో బాలికల హాస్టల్ భవనం కోసం రెండెకరాల భూమి, భవన నిర్మాణానికి రూ.5 కోట్లు, అలాగే కోకాపేటలోని మున్నూకాపు ఆత్మగౌరవ భవన కోసం రూ.20 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

పారా మిలిటరీ బలగాల సమస్యలు పరిష్కరించాలి



అంబర్‌పేట: కేంద్ర బలగాలు, వారి కుటుంబ సభ్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఎక్స్ పారామిలిటరీ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 జనవరి 1వ తేదీ తర్వాత భర్తీ అయిన జవాన్ల పింఛన్‌ను పునరుద్ధరించాలని, అన్ని రాష్ట్రాల్లో సెంట్రల్, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, డిఫెన్స్ జవాన్లకు ఇస్తున్న సదుపాయాలను ఆర్మ్‌డ్ ఫోర్స్ జవాన్లకు కల్పించాలని కోరామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూర సైదయ్య గౌడ్, ప్రధాన సలహాదారులు ఏ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ఎం.దేవేందర్, కోశాధికారి బి.జంగయ్య ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చిక్కడపల్లి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య, ఎస్ఐ నాగరాజుల తెలిపిన వివరాల ప్రకారం... చిక్కడపల్లి ప్రధాన రోడ్డులోని మెట్రో పిల్లర్ నంబర్ 1122 వద్ద ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడికి 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. మృతుడి నుదురు పచ్చబొట్టు, ఛాతిపై నాగుపాము పచ్చబొట్టు ఉందని తెలిపారు. గుర్తించిన వారు చిక్కడపల్లి పోలీసులను సంప్రదించాలని సూచించారు.

బోనాల ఉత్సవాలను వైభవంగా జరపాలి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్లు



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

ముషీరాబాద్: రాష్ట్రంలో బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్ని ఆలయ కమిటీలు బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్ దేవునితోటలోని భవానీ శంకర దేవాలయ ప్రాంగణంలో నియోజకవర్గంలోని 186 అమ్మవారి దేవాలయాల కమిటీలకు రూ.1,02,24,500 రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలను ఘనంగా నిర్వహించేందుకు పెద్దఎత్తున నిధులను కేటాయిస్తున్నదని తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం బోనాల ఉత్సవాలకు 10 శాతం నిధులను పెంచిందన్నారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ చిన్నగా ఉన్న దేవాలయాలకు ఎక్కువ నిధులు, పెద్ద దేవాలయాలకు తక్కువ నిధులు కేటాయించడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని బీజేపీ కార్పొరేటర్లు పేర్కొన్నారు. అధికారులు పరిశీలించి దేవాలయాలకు నిధులను పెంచి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుప్రియానవీన్‌గౌడ్, రవిచారి, పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, తహసీల్దార్ గోవర్ధన్, దేవాదాయ శాఖ అధికారులు కృష్ణ, నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన కమిటీ సీనియర్ నాయకులు ముఠా జైసింహ, బీఆర్ఎస్ డివిజన్ల అధ్యక్షులు వై. శ్రీనివాస్ రావు, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాకేష్‌కుమార్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, ఆర్.శ్రీనివాస్, ఎం.నవీన్‌గౌడ్, బాబు, మారిశెట్టి నర్సింగ్‌రావు, మోహిన్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

చిక్కడపల్లి: బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ ఉపాధ్యక్షుడు గుర్రం శంకర్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని పోచమ్మ దేవాలయం నిర్వాహకులకు రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేందుకు నిధులను మంజూరు చేశారన్నారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, ముత్యాలు, కెనడీరాజు, అభిషేక్ కెనడీ, మారిశెట్టి నర్సింగ్‌రావు, జాన్, రాము, గుర్రం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక

కాచిగూడ: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడలోని తుల్జాభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి ఆలయాల నిర్వాహకులకు బోనాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని ఆలయాలకు రూ.50,82,00 నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.బాలాజీ, తుల్జాభవన్ ఈవో అంజనారెడ్డి, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేశ్ యాదవ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, వై.అమృత, బి.పద్మ వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్ గౌడ్, అంబర్‌పేట తహసీల్దార్ వీరాబాయి, స్థానిక నేతలు ఎం.మహేశ్ యాదవ్, దేవీరెడ్డి విజితా రెడ్డి, బి. ఓంప్రకాశ్ యాదవ్, బి.కృష్ణాగౌడ్, ఎం.బి.కిశోర్ కుమార్, పింజరి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ముషీరాబాద్: నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ సర్టిఫైడ్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ కోర్సుల ఆన్‌లైన్ శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయి శ్రీమాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ ఇంటర్ పాస్, ఎంసెట్ పాస్, ఇంజినీరింగ్‌లో చేరే విద్యార్థులు, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా చేస్తున్న అభ్యర్థులు, ఇంజినీరింగ్ చేస్తున్న అభ్యర్థులు సరికొత్త సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. దరఖాస్తుదారులు 50కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల నుంచి ఎంపిక చేసుకోవచ్చునన్నారు. వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డెటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ తదితర కోర్సులు ఉన్నాయన్నారు. కోర్సులు ఈ లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుందన్నారు. తర్వాత పరీక్షలను నిర్వహిస్తామన్నారు. విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికెట్స్‌ను అందుకుంటారన్నారు. కోర్సు వ్యవధి రెండు నెలల నుంచి 6 నెలల వరకు ఉంటుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనార్టీ కమ్యూనిటీలకు చెందిన అభ్యర్థులకు, వికలాంగులకు, మహిళా అభ్యర్థులకు మాజీ సైనికులకు, వారి పిల్లలకు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80 శాతం ఫీజు తగ్గింపునకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 9505800050, 9505800047లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

అవంతి ఇంజినీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు

కాచిగూడ: అవంతి ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసీ) ఏ గ్రేడ్ గుర్తింపు లభించిందని ఆ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్ రావు వెల్లడించారు. శుక్రవారం బర్కత్‌పురలోని కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ కళాశాలల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంకతో కలిసి మాట్లాడారు. 1992లో కళాశాల ఆవిర్భావించిందని, గతంలో ఈ కళాశాలకు బీ ప్లస్ గ్రేడ్ ఉండేదని ఈ యేడు న్యాక్ ఏ గ్రేడ్ లభించిందన్నారు. విద్యార్థులకు సిలబస్‌తో పాటు ఇతర కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నామని దీనిని న్యాక్ పరిగణలోకి తీసుకుందన్నారు. విద్యార్థులకు డేటా సైన్స్, డేటా ఎస్‌లో‌ట్రిక్, సైన్స్ సెక్యూరిటీ కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు. అంతర్జాతీయ కళాశాలలో ఎంఓయు ఒప్పందం కూడా చేసుకున్నామని రీసెర్చ్ డెవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

దశలవారీగా హామీల అమలు

అంబర్‌పేట: కాంగ్రెస్ ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని ఆ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలుగా చొరవ తీసుకుంటామన్నారు.

కేటాయించిన స్థలంలోనే వాహనాలు నిలపాలి

ముషీరాబాద్: భోలక్‌పూర్ దేవుని తోటలోని భవానీ శంకర దేవాలయం ప్రాంగణంలో కేటాయించిన స్థలంలోనే వాహనాలను పార్కు చేయాలని దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అండాలు పేర్కొన్నారు. శుక్రవారం భవానీ శంకర ఆలయంలోని ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్‌కు నిర్వహించిన టెండర్‌లో రూ.3.55 లక్షలకు బి.జయకృష్ణ పార్కింగ్ స్థలాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అండాలు మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన టెండర్‌లో దరఖాస్తుదారులు దేవాదాయ శాఖ నిబంధనలను పాటించకపోవడం వల్లే టెండర్‌ను రద్దు చేసి మరోసారి నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది సురేష్, శ్రీనివాస్‌చారి తదితరులున్నారు.

టీఎక్స్ హాస్పిటల్‌లో హెచ్‌డీ రోగికి సర్జరీ



సర్జరీ చేసిన వైద్యులు నరేష్‌కుమార్, సందీప్ కుమార్

కాచిగూడ: హిరాయామా డిసీజ్ (హెచ్‌డీ)తో బాధపడుతున్న రోగికి కాచిగూడ లోని టీఎక్స్ హాస్పటల్స్ వైద్యులు విజయవంతంగా సర్జరీ చేశారు. మొదటిసారిగా ఈ అరుదైన న్యూరాలాజికల్ చికిత్స విధానాన్ని 1959లో కనుగొన్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జాల నేతృత్వంలో అనస్తీషియా సందీప్ కుమార్, వైద్యులు కీర్తికర్ రెడ్డి, దీపక్‌రాజు, రవీంద్రా రెడ్డి, శ్రీకాంత్ వొడ్నాల సహకారంతో సెర్వికల్ స్పైన్లో కాంప్రెషన్ తగ్గించేందుకు ఆధునిక పద్ధతులు ఉపయోగించి సర్జరీ చేశారు. డాక్టర్ నరేశ్ కుమార్ మాట్లాడుతూ హిరాయామా డిసీజ్ చేతుల, మణికట్టు కండరాల బలహీనతను కలిగిస్తుందన్నారు. మెడ భాగాన వెన్నెముక లోపం వస్తుందని, డైనమిక్ నెక్ - ఫ్లెక్షన్ ఎంఆర్ఐ హిరాయామా డిసీజ్‌ను నిర్ధారించడానికి కీలకంగా ఉంటుందన్నారు. ఎందుకంటే ఇది సెర్వికల్ కార్డుకు జరుగుతున్న కాంప్రెషన్‌ను, డ్యూరల్ సాక్ గట్టిగా ఉండడం వల్ల సమస్యను ఎక్కువగా కలిపిస్తుందన్నారు. ఆపరేషన్ తర్వాత రోగి ఎటువంటి లోపం లేకుండా బాగా కోలుకున్నారని తెలిపారు.

చల్లా సోమరాజ్ రామ్ సేవలు చిరస్మరణీయం



వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ విశ్వనాథం, హాస్టల్ ప్రతినిధులు

కాచిగూడ: ప్రముఖ సంఘ సేవకుడు, వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చల్లా సోమ్‌రాజ్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కామర్స్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి విశ్వనాథం అన్నారు. సోమ్‌రాజ్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం రాత్రి కాచిగూడ వైశ్య హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై హాస్టల్ ప్రాంగణంలో సోమ్‌రాజ్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, రూ.10 లక్షల స్కాలర్‌షిప్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జి.ధనుంజయ, వి.నగేశ్, కూర రఘువీర్, ఉప్పల రాజేశ్వర్, పబ్బతి రవి ప్రసన్న కుమార్, పి.రాజేశ్వర్ రావు, కె. జయప్రకాశ్ రాం, కె.రాములు గుప్తా, ఎం. దయాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్‌లో విజేతలుగా నిలిచిన అంబేడ్కర్ కళాశాల విద్యార్థులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: హైదరాబాద్ గ్రూప్ తల్‌సేనా క్యాంపు ఎన్‌సీసీ క్యాడెట్స్ ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్‌లో బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ కళాశాల విద్యార్థులు ఛాంపియన్‌షిప్ సాధించారు. తెలంగాణ బెటాలియన్ నుంచి 15 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ అద్భుతమైన ప్రతిభ కనబరచగా ఇందులో అంబేడ్కర్ కళాశాల ఇంటర్ విద్యార్థి బి.వంశీసాగర్ హైదరాబాద్ జట్టు గెలవడానికి తనవంతు పాత్ర పోషించాడు. క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ప్రసున్నథ్ నాయకత్వంలో ఛాంపియన్‌గా గెలవడం సాధ్యమైందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల యాజమాన్యం తెలిపింది. లెఫ్టినెంట్ కర్నల్ ఎం.కిరణ్‌కుమార్, కళాశాల చైర్మన్ జి.వివేక్, కరస్పాండెంట్ జి.వినోద్‌లు, ఆర్మీ సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన వారిని కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఎన్‌సీసీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

సంగీత, నాట్య అకాడమీ చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు



అలేఖ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సుభాష్

నల్లకుంట: కేంద్ర సంగీత, నాటక అకాడమీ అవార్డు గ్రహీత అలేఖ్య తెలంగాణ సంగీత, నాట్య అకాడమీ చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నల్లకుంటకు చెందిన టీపీసీసీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్, మల్లేపల్లి ఐటీఐ విశ్రాంత ప్రిన్సిపాల్ కట్టెల సుభాష్ శుక్రవారం ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ ఉపాధ్యక్షుడు కొండూరు వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు కుక్క అశోక్ కుమార్, హాజీరి రామ్మోహన్, పాతనగరం అధ్యక్షుడు తిరుపతి శివ కుమార్, ప్రధాన కార్యదర్శి చుక్క అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు భాస్కర్ రావు, విప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోళ్ల మరమ్మతుకు కృషి

అంబర్‌పేట: డివిజన్‌లోని మ్యాన్‌హోళ్ల మరమ్మతులకు కృషి చేస్తున్నట్లు బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మ తెలిపారు. ఇరానీ హోటల్, బుర్జుగల్లి ప్రాంతాల్లో శిథిలావస్థలోకి చేరిన మ్యాన్‌హోళ్లను శుక్రవారం ఆమె పరిశీలించారు.

గానసభలో మరో కళా వేదిక ఆరంభం



కళా మారుతి నూతన వేదిక ప్రారంభోత్సవంలో శంకరనారాయణ, జనార్దనమూర్తిలు

చిక్కడపల్లి: కళాకారుల నైపుణ్య ప్రదర్శనకు వేదికలే ముఖ్యమని గానసభ పాలక వర్గ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన మరో కళా వేదికను హాస్యావధాని, ప్రముఖ జర్నలిస్ట్ శంకరనారాయణలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళా జనార్దనమూర్తి మాట్లాడుతూ గానసభ మొదటి అంతస్తులో కళా మారుతి వేదికను ప్రారంభించామని, దీని వల్ల ఎంతో మంది కళాకారులకు, కళాభిమానులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. జర్నలిస్ట్ శంకరనారాయణ మాట్లాడుతూ వేదికలు ఎన్ని ఉన్నా కొరత ఉందని కళా కారులుగాన సభ వేదికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రముఖులు గుండవరపు విద్యాసాగర్‌రావు, గుండవరపు గీతాదేవి, తాళ్లపల్లి చక్రపాణి, సీహెచ్ ప్రసాద్, భమిడి ఉష, బండి శ్రీనివాస్, కె.జంగంరావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన ఉద్యోగ సంఘం నేతలు



కాచిగూడ: రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన జితేందర్‌ను టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు ఎం.జగదీశ్వర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ముజీబ్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.సత్యనారాయణ గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్, బీటీఎన్జీవోస్ నేతలు జి.మల్లారెడ్డి, ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయాలి



పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న పి.కృష్ణమూర్తి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ సమస్యపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలో నుంచి తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ వంతుగా కృషి చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందనే నమ్మకంతోనే మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్ చెల్లించే హామీ తప్ప ఇతర హామీల అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ స్వరాజ్ కుమార్ భట్, ఉపాధ్యక్షులు ఎం.జనార్దన్‌రెడ్డి, ఎం.నరహరి, దుర్గాప్రసాద్, అరుణ, సీతారాం, లక్ష్మినారాయణ, అశోక్, కృష్ణమోహన్, రామకృష్ణ, మస్తాన్ రావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవు



దోమల నివారణపై ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎంసీ ఖాదర్ మొహియుద్దీన్ తదితరులు

ముషీరాబాద్: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని జీహెచ్ఎంసీ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఖాదర్ మొహినొద్దీన్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాదర్ మొహినొద్దీన్ మాట్లాడుతూ దోమల ద్వారా డెంగీ, మలేరియా, చికున్‌గున్యా తదితర వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవోహెచ్ డాక్టర్ మైత్రేయి, ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దీప్తి ప్రియాంకా, ముషీరాబాద్ విద్యా మండలి డిప్యూటీ ఐవోఎస్ స్వరూపారాణి, జీహెచ్ఎంసీ సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, ఏఈ మహేష్, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

తొర్రూరు ఎస్సైపై డీజీపీకి ఫిర్యాదు



డీజీపీ ఆఫీస్ వద్ద ఆప్ నేతలు

కవాడిగూడ: హామీల అమలుపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయడం సబబు కాదని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే శశ్విని రెడ్డిని హామీలపై ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ ప్రశ్నించినందుకు తొర్రూరు ఎస్సై విచక్షణా రహితంగా చితకబాదిన సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాములు గౌడ్, మహ్మద్ మాజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావులు తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలసి తొర్రూర్ ఎస్సైపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే విద్యార్థులు, నిరుద్యోగులు, జర్నలిస్టులపై ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రజాపాలన అందిస్తామని హామీని ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలుకై నిలదీస్తే అక్రమ అరెస్టులు, దాడులు చేయడం సరైంది కాదు అన్నారు. తొర్రూర్ ఎస్సైపై న్యాయ విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోకపోతే ఆప్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పవార్, సంతోష్, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం రమేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన పనులు

అంబర్‌పేట: డివిజన్‌లో నాలాల విస్తీరణ, మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్ తెలిపారు. డివిజన్‌లోని కింగ్ ప్యాలెస్ గల్లీ, ఓవైసీ నగర్ ప్రాంతాల్లో చేపడుతున్న నాలా పనులను శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలంలో తలెత్తే సమస్యలను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మహేశ్, వేణు, గణేశ్ చారి, రాము తదితరలు ఉన్నారు.

14న మున్నూరుకాపు ప్రజాప్రతినిధులకు సత్కారం



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు

కాచిగూడ: రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 14న కాచిగూడలోని మున్నూరుకాపు భవన్, మ్యాడం అంజయ్య హాల్‌లో మున్నూరుకాపు ప్రజాప్రతినిధులకు అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు తెలిపారు. కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఖైరతాబాద్, కరీంనగర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గంగుల కమలాకర్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సన్మానించనున్నట్లు తెలిపారు. అలాగే మహాసభ ఆధ్వర్యంలో మున్నూరుకాపు వివాహ పరిచయ వేదికను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లింగిశెట్టి హనుమంతరావు, గోపాల రాధాకృష్ణ, కొండూరు వినోద్ కుమార్, బీబిఆర్.జితేందర్, కట్టెల సుభాష్, కొమ్ము శ్రీనివాసులు, కొంతం సురేశ్ బాబు, బైరిశెట్టి దయానందం, ఆకుల సదానందం, అనంతుల ప్రహ్లాద్, మంగ అనంద్ కుమార్ పాల్గొన్నారు.